# వైభవంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం


నల్లగొండ : రామాలయంలో స్వామి వారి తిరువీధి సేవోత్సవం


శాలిగౌరారం : సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న విగ్రహ దాత వాణీవెంకటరమణారెడ్డి

రామగిరి డిసెంబర్ 17 : మహా విష్ణువుకు అత్యంత ప్రీతి కరమైన ధనుర్మాస ఉత్సవం ఆదివారం ప్రారంభమైంది. దీనిలో భాగంగా నల్గొండలోని రామగిరిలో గల రెండో భద్రాద్రిగా పేరుగాంచిన సీతారామచంద్ర స్వామి ఆలయంలో తెల్లవారుజామున నుంచి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి చిన్నజీయర్ స్వామి శిష్యుడు రామకృష్ణాచార్యులు తిరుప్పావై ప్రవచనాలు చేశారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు ఆలయ ధర్మకర్తలు ఆలయాన్ని శుద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయంలో నిర్మించిన గోదాదేవి విగ్రహ ప్రతిష్ఠ దాత చామల వాణీవెంకటరమణారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు శేషభట్టార్ నర్సింహాచార్యులు, జగన్‌మోహనాచార్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ధనుర్మాసోత్సవాల సందర్భంగా పలువురు స్వాములు మాలధారణ చేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రామన్నపేట, డిసెంబర్ 17 : రామన్నపేట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఆదివారం లభ్యమైంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట రైల్వేస్టేషన్ సమీపంలో ట్రాక్ పక్కన మృతదేహాన్ని సిబ్బంది గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. మృతుడు 45 నుంచి 50ఏండ్ల మధ్య వయసు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లీకేజీ నీళ్లే దిక్కు..

- హిల్ కాలనీలో గేట్ వాల్ వద్ద పైపులు వేసి నీళ్లు పట్టుకుంటున్న ప్రజలు

నందికొండ, డిసెంబర్ 17: తెలుగు రాష్ర్టాలకే తల మానికమైన నాగార్జునసాగర్ డ్యాం చెంతనే ఉన్నా హిల్, పైలాన్ కాలనీ వాసులకు తాగు నీటి కష్టాలు తప్పడం లేదు. హిల్‌కాలనీలోని మంచి నీటి ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే పైపులకు ఏర్పాటు చేసిన గేట్ వాల్ వద్ద వచ్చే లీకేజీ నీటిని స్థానికులు ప్లాస్టిక్ పైపులను వేసి పట్టుకున్నారు. పైలాన్ కాలనీలోని ఒక తాగు నీటి పైపునకు సుమారు 10 ఇండ్ల వాళ్లు నీరు పట్టుకునే పరిస్థితి. గతంలో రెండు కాలనీలకు ప్రత్యేకంగా ఫిల్టర్ హౌస్‌లు ఉండేవి. ఆయా కాలనీలకు ప్రతి రోజు నీరు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పైలాన్‌కాలనీలో ఒకే ఫిల్టర్ హౌస్ ద్వారా రెండు కాలనీలకు నీటిని సరఫరా చేయవలసి ఉంది. రెండు రోజులకు ఒక్కసారి మంచి నీటిని సరఫరా చేస్తుండటంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఆయా కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.


హిల్‌కాలనీలో గేట్ వాల్ వద్ద వచ్చే లీకేజీ నీళ్లకు పైపులు వేసుకున్న కాలనీవాసులు

# ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకునేందుకే స్వాన్

- అసోసియేషన్ వ్యవస్థాపకుడు మామిళ్ల సత్తిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మామిళ్ల సత్తిరెడ్డి

నార్కట్‌పల్లి డిసెంబర్ 17 : నార్కట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో చదువుకున్న విద్యార్థులు ఆపదలో ఉంటే ఆదుకునే లక్ష్యంతో స్వాన్(స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి)ని ఏర్పాట్లు చేసినట్లు అసోసియేషన్ వ్యవస్థాపకుడు మామిళ్ల సత్తిరెడ్డి తెలిపారు. పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఆదివారం ఏర్పా టు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత ఉరుకుల, పరుగుల జీవితంలో ఎంతోమంది ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నారన్నారు. తాను చదువు చెప్పిన పాఠశాలల్లోని విద్యార్థులెవరూ ఇలాంటి ఇబ్బందికి గురికావద్దనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులందరిని ఏకం చేసి ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంస్థలో సభ్యులుగా చేరిన వారికి ఇబ్బంది ఉంటే సాధ్యమైనంత మేరకు ఆర్థిక సాయం అందేవిధంగా, వారి పిల్లలు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం మరే ఇతర సహాయ సహకారాలు కావాలన్నా సలహాలు సూచనలు అందించనున్నట్లు తెలిపారు. జడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన విద్యార్థులందరూ సంఘంలో చేరి అభివృద్ధికి తోడ్పడి తద్వారా వారు అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు. కార్యక్రమంలో మెరుగు శ్రవణ్‌కుమార్, నవీన్, ఉదయ్, సంజీవ, జానయ్య, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, అమరేందర్, నర్సింహా, ప్రదీప్, స్వాతి, కవిత పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మండల పూజ మహోత్సవం


మండల పూజ చేస్తున్న మాలధారులు

రామగిరి, డిసెంబర్ 17 : పట్టణంలోని రామగిరి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అయ్యప్ప మండల పూజ మహోత్సవం ఆదివారం రెండో రోజు కొనసాగింది. మూల విరాట్‌తో పాటు ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన అయ్యప్ప విగ్రహానికి అర్చకులు, గురుస్వాముల పర్యవేక్షణలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి ఎంవీఆర్ స్కూల్ విద్యార్థులతో ఆలయ ప్రాంగణంలో చేసిన సాంస్కృతిక, సంప్రదాయ, శాస్త్రీయ నృత్యాలు అలరించాయి. వేడుకల్లో ఆలయ చైర్మన్ కొలనుపాక రవికుమార్, ప్రధానార్చకుడు మహేశ్(శివ), గురుస్వాములు కలిశాన్ అశోక్ పాల్గొన్నారు.

# సర్వేల్ గురుకులంలో ఉచిత వైద్యశిబిరం


విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న పూర్వ విద్యార్థుల వైద్యబృందం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 17 : మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 20మంది వైద్యులు 600మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ సర్వేల్ గురుకుల పాఠశాలలో చదువుకుని మేమందరం ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. చదువు నేర్పించిన పాఠశాల విద్యార్థులకు వైద్య సేవలందించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంఘం అధ్యక్షుడు బూడిద నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, సభ్యులు శంకరాచారి, రఘునందన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


డీఎస్ నకారా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్స్ సంఘం నాయకులు

## ఘనంగా పెన్షనర్స్ డే

రామగిరి, డిసెంబర్ 17 : పెన్షనర్స్ డేను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సంఘం నాయకులు పెన్షనర్స్ బాధ్యుడు డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు పెన్షన్లు రావడానికి సుప్రీంకోర్టులో కేసు వేసి పోరాడిన కృషి ఫలితంగా ప్రస్తుతం మన మందనం పెన్షన్లు పొందుతున్నామన్నారు. అనంతరం పెన్షన్స్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జె.శ్రీశైలం, కోశాధికారి ఆర్.అమృతారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బి.మోహన్‌రావు, ఎస్.ఆంజనేయులు పాల్గొన్నారు.



గార్లబాయిగూడెంలో వృద్ధులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

కట్టంగూర్, డిసెంబర్ 17 : గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెడ్‌క్రాస్ యూత్ కో ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ డిజిబిలిటీస్ సీనియర్ సిటిజన్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, మొబైల్ మెడికల్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని బాస్కర్లబాయి గ్రామంలో ఆదివారం నిర్వహించి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నల్లగొండ బ్రాంచ్ సహకారం, చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో రెండు నెలలుగా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులు ఆకుల శశిధర్ పర్యవేక్షణలో 58మంది వృద్ధులకు బీపీ, షుగర్, పల్స్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్న నర్సిరెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య, వినయ్ పాల్గొన్నారు.

## యూటీఎఫ్ నాయకుడు బచ్చుపల్లి శ్రీనివాస్ మృతి

నకిరేకల్, డిసెంబర్ 17 : పట్టణానికి చెందిన యూటీఎఫ్ సీనియర్ నాయకుడు బచ్చుపల్లి శ్రీనివాస్‌రావు(52) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ శ్రీనివాస్‌రావు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ప్రజల్లో చైతన్యానికి చదువు-వెలుగు కార్యక్రమం, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని పేర్కొన్నారు. శ్రీనివాస్‌రావు ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి తోటి ఉపాధ్యాయులు, వామపక్ష కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకన్న, బొజ్జ చినవెంకులు, యూటీఎఫ్ మాజీ జిల్లా నాయకులు యానాల కృష్ణారెడ్డి, కేతేపల్లి సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, వెంకటేశ్వర్లు, లకపాక రాజు, వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్ పాల్గొన్నారు.


స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న చిన్ననాటి మిత్రులు

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 17 : మండలంలోని జనగాం గ్రామానికి చెందిన నాతి వెంకటేశ్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పదో తరగతి 1995-96 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గజవల్లి వెంకటేశ్వర్లు, తిరుమలేశ్, మునీర్, శ్రీనివాసులు, కొండోజు వెంకటేశ్, వెంకటేశ్, శేఖర్, శ్రీను, రాములు పాల్గొన్నారు.